

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 207 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 23, జూన్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# సుప్రీంకోర్టు తీర్పు సమాజానికి మేలుకొలుపు




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**అవినీతికి హద్దుందా !**

**అవినీతిపరుల చెంతన అధికార సామ్రాజ్యం అండదండలు**

**ఆచరణలో సాధ్యం కానీ అవినీతి నిర్మూలించబడేనా**

**దైవభక్తి కన్నా ధన భక్తిపైనే మక్కువ పెంచుకుంటున్నారు**

**అవినీతి దాహార్తి కోసం ఎన్ని తంటాలైనా పడుతున్నారు**

**దేవాదాయ శాఖల అధికారుల అవినీతి లెక్కలు తేల్చండి?**

**పరువు కన్నాపైస సంపాదనలో మునిగితేలుతున్నారు.**

**అవినీతి అధికారుల ఆస్తులు గోప్యంగా ఎందుకుంటున్నాయి.**

**సర్వీస్ రిమూవల్ ఐన అధికారులు సునాయాసంగా ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు**

**అవినీతి అనేది చట్టవిరుద్ధమే ఐనప్పటికీ చర్యలుండవా..**

**నయా ఓపస్టిలా రూపంలో నలిగిపోతున్న ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలు : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అవినీతిపరులను ఉద్యోగాల్లో కొనసాగించడం నేరంగా పరిగణించాల్సి ఉందని డాక్టర్ శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో సమాజం మేలుకొలుపు దాగుందని హర్షం వ్యక్తంచేశారు. అవినీతిపరులను ఉద్యోగాల్లో కొనసాగించడం న్యాయమేనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారిందన్నారు. అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న ఉద్యోగులను అధికారులను విధుల్లో చేర్చుకోవడాన్ని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా తప్పు పట్టిందన్నారు. ఉద్యోగ ధర్మానికి విరుద్ధంగా అవినీతికి పాల్పడుతూ అవినీతి కేసులలో ఇరుక్కుపోయిన అధికారులు లక్షల సంఖ్యలో ఉద్యోగాల్లో కొనసాగిస్తే వ్యవస్థలపై తీవ్రంగా దెబ్బపడే ఆస్కారం ఉందన్నారు. అవినీతి నిరోధక శాఖల అధికారులు అవినీతి అధికారులను పట్టుకుంటుండడం కేసులు కడుతుండడం జైలుకు పంపిస్తుండడం ఎంతటి పకడ్బందీ వ్యవస్థను కొనసాగిస్తుందో జైలు జీవితాలను గడిపి బయటకు వచ్చిన ఉద్యోగులు అధికారులు ఉద్యోగాల్లోకి చేరిపోతుండడం ప్రభుత్వ వ్యవస్థల నిర్మూలనకు దారితీస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థల అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వాలు చట్టాలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్య వైద్య దేవాదాయ వ్యవసాయ రమున్సిపల్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ ఇరిగేషన్ విద్యుత్ శాఖలలో జరుగుతున్న అవినీతి పట్ల ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేట్ వ్యాపారాలను ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాలను, భూముల కబ్జాల వ్యాపారాలను కొనసాగిస్తున్న

- మిగతా 2లో..



సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ చైర్మన్‌గా

# జై భీమ్ చైర్మెన్

**అధికారిక హోదాలో ఐడి కార్డు స్వీకరణ**

**నేషనల్ చైర్మన్‌ను జై భీమ్ కార్యాలయంలో సన్మానించిన సంస్థ యజమాని**

**నైతిక విలువలకు కట్టుబడి ఉన్నందునే గౌరవాలు దక్కుతున్నాయి**

**హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా చైర్మన్‌గా సమర్థవంతమైన బాధ్యత నిర్వహిస్తా**

2




# ఇరాన్ నుంచి ఢిల్లీ చేరుకున్న మరో 311 మంది భారతీయులు

**ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం**

**ఇరాన్‌లో పెద్ద సంఖ్యలో భారతీయులు**

**వారిని తరలించేందుకు 'ఆపరేషన్ సింధు' చేపట్టిన కేంద్రం**

**ఇప్పటివరకు 1,428 మంది తరలింపు**



ఢిల్లీ, జై భీమ్ న్యూస్

యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' ముమ్మరంగా కొనసాగుతోంది. అమెరికా బాంబర్ విమానాలు ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై దాడులు చేయడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ క్లిష్ట పరిస్థితుల నడుమ, తాజాగా మరో 311 మంది భారతీయులు ఇరాన్‌లోని మష్హద్ నగరం నుంచి ప్రత్యేక విమానంలో దేశ రాజధాని ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నారు. ఈ తరలింపు వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆదివారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. జూన్ 22వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు మష్హద్ నుంచి ప్రత్యేక విమానంలో 311 మంది భారతీయ పౌరులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. దీంతో ఇరాన్ నుంచి ఇప్పటివరకు మొత్తం 1,428 మంది భారతీయులను సురక్షితంగా తరలించగలిగాం" అని ఆయన తన ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశమైన ఇరాన్ నుంచి తరలిస్తున్న వారిలో కశ్మీరీ విద్యార్థులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. సంఘర్షణలమయమైన ప్రాంతం నుంచి విద్యార్థులను సురక్షితంగా తీసుకువస్తున్నందుకు జమ్మూకశ్మీర్ విద్యార్థుల సంఘం కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. "ఇరాన్‌లోని మష్హద్ నుంచి 200 మంది కశ్మీరీ విద్యార్థులతో సహా 280 మందికి పైగా భారతీయ విద్యార్థులతో మహాన్ ఎయిర్ విమానం (%ఔ5007Iూా%) ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆందోళనతో ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఇది గొప్ప ఉపశమనం కలిగించే క్షణం" అని జమ్మూకశ్మీర్ విద్యార్థుల సంఘం ఎక్స్ లో పేర్కొంది. "మా విద్యార్థులను మష్హద్ నుంచి సురక్షితంగా తరలించడంలో తక్షణమే స్పందించి, అవిశ్రాంతంగా సమన్వయం చేసి, మద్దతు అందించిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, ప్రభుత్వ అధికారులకు, ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీ కృషే మా విద్యార్థులను ఇంటికి చేర్చింది" అని ఆ సంఘం హర్షం వ్యక్తం చేసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సుప్రీంకోర్టు తీర్పు సమాజానికి మేలుకొలుపు

మొదటి పేజీ తరువాయి

అసాంఘిక శక్తులు ప్రభుత్వ ఉద్యోగులుగా చలామణి కొనసాగిస్తుండడాన్ని ప్రభుత్వాలు చర్యలు చేపట్టలేకపోతున్నాయన్నారు.అక్రమంగా ఉద్యోగాల్లో చేరడం భవన అంతస్తులకు సరిపడా ఆస్తులు సంపాదించుకోవడం అవినీతి అధికారులకు ఆనవాయితిగా మారిపోయిందన్నారు.కేవలం ఒక భూకబ్జాలకు పాల్పడుతున్న భూమాఫియా ప్రభుత్వ వ్యవస్థలలో ప్రధానమైన పోలీస్ రెవెన్యూ మున్సిపల్ రిజిస్ట్రేషన్ ఇరిగేషన్శాఖలోని అధికారులను అవినీతిపరులుగా మారుస్తూ పలు రకాల ప్రలోభాలకు గురిచేస్తుండడం అధిక శాతం అధికారులు అవినీతి సొమ్మును సంపాదించుటలో భాగంగా అలాంటి వాళ్లకు లొంగుతుండడం ప్రధానంగా చూస్తున్నామన్నారు.తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రధానమైన వ్యాపారంగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుండడం ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు రాజకీయ ప్రధాన నాయకులు అండగా నిలుస్తుండడం విచారకరమన్నారు.ప్రభుత్వ వ్యవస్థల బాగుకోసం పాటుపడాల్సిన అధికారులు అవినీతి మార్గాలను ఏర్పాటు చేసుకుంటుండడం ప్రభుత్వ వ్యవస్థలను ఎటువైపు తీసుకుపోగలవో గమనించాలన్నారు.ప్రభుత్వ అధికారుల ఆస్తులను ఆధార్ కార్డు రూపంలో పరిశీలించడం ప్రభుత్వాలు ఉన్నతాధికారులు ఎప్పుడో మర్చిపోయారన్నారు. ముఖ్యంగా విద్యాశాఖలో దేవాదాయశాఖలో రెవెన్యూ శాఖలో అవినీతి మార్గాలు ఎల్లలు దాటి కొనసాగుతున్నాయని వాటన్నిటినీ నియంత్రించడానికి ప్రభుత్వాలు సీట్ అధికారులచే ఆయా శాఖలోని అధికారుల ఆస్తుల వివరాలను విచారణలో నిగ్గుతేల్చాలన్నారు.అక్రమంగా సంపాదిస్తున్న అవినీతి కుబేరుల సంగతేందంటూ సమాజం సూటిగా అడుగుతుందన్నారు. అదికారం దొరకడమే ఆలస్యం అవినీతి కోసం ఎగబడుతుండడం చూస్తుంటే ఆస్తుల సంపాదన కోసం అధికారులు ఉరకలెత్తడాన్ని ఎవ్వరూ ఆపలేకపోతున్నారన్నారు.విద్యావ్యవస్థలలో నూతన ఓఎస్డీల రూపంలో అవినీతి ఎల్లలు దాటిపోతుందన్నారు. ప్రజాధనాన్ని దోచుకోవడం కూడా 64 కలలో ఒక కలలాగా అధికారులు భావిస్తుండడం ఎంత దిగజారుడు బ్రతుక్క నిదర్శనమో ప్రజలు గమనిస్తున్నారన్నారు. పైసలేనిదే పని కాదనే స్థాయికి ప్రభుత్వ వ్యవస్థలను అధికారులు కొనసాగుతున్న తీరును ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.మనస్సాక్షికి విలువివ్వని మానవజన్మ అవినీతి కుబేరులని అంటిపెట్టుకొని జీవిస్తుందన్నారు.అంతరించిపోతున్న మానవ విలువలకు అవినీతి ఒక్కటే మూలకారణమన్నారు. ఏ ప్రభుత్వ వ్యవస్థలో చూసిన గత అధికారి ఎంత దోచుకున్నాడు మేమెంత దోచుకోవాలనే బేరీజలను లెక్కలు వేసుకుంటూ మరీ దోచుకుంటున్న పరిస్థితులను ప్రభుత్వ కార్యాలయాలు పసిగట్టలేని కోణాల్లో తయారవుతున్నాయన్నారు.ప్రతి ప్రభుత్వ వ్యవస్థలో అనీతిపరులను జోకనీకి భజన పరుల గ్రూపులు విచ్చలవిడిగా తయారయ్యాయన్నారు. విద్యాశాఖలో,దేవాదాయ శాఖలో నైతే అలాంటి గ్రూపులను అత్యధికంగా చూడవచ్చునన్నారు.ఏ వ్యవస్థలోనైనా పరీక్షించడానికనె కోణంలో అభివృద్ధిని అధ్యయనం చేస్తున్నామని అవినీతిని వ్యసనంగా తయారుకు మరుగుతున్నారన్నారు.అవినీతిపరుల చెంతన అధికార సామ్రాజ్యం అండగా నిలుస్తున్నందున అవినీతి దోపిడీ ఎంతటి సూక్ష్మమైన మార్గంలో కొనసాగుతుందో అవినీతిని నియంత్రించే అధికారులకే అంతుచిక్కడం లేదన్నారు.సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధిలో ఉంటుండగా ఏమాత్రం భయం లేకుండా అవినీతి దోపిడీ కూడా అదే తరహాలో అభివృద్ధిని విజృంభిస్తుండడం పరిశీలిస్తుంటే ఒక్క ప్రభుత్వ వ్యవస్థలే కాకుండా ప్రైవేట్ వ్యాపారాల్లో కూడా బ్యాంకు రుణాల రూపంలో విచ్చలవిడి దోపిడీ జరుగుతుందని వివరించారు.సుప్రీంకోర్టు లాంటి అత్యున్నత న్యాయస్థానంను ఆశ్రయించిన రైల్వే ఇన్స్పెక్టర్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తనకు ఉద్యోగ భద్రత కల్పించాలని పిల్ దాఖలు చేయగా సుప్రీంకోర్టు తీవ్రంగా మందలిస్తూ కేసును కొట్టివేయడమే కాకుండా ప్రభుత్వాలు మేల్కొల్పబడే విధంగా తీర్పును వెల్లడించడం న్యాయస్థానంపై దేశవ్యాప్తంగా ఒక్కసారిగా గౌరవం పెరిగిందన్నారు.మొన్నటికి మొన్న రైతులపై కేసులు పెట్టిన అధికారులను సీరియస్ గా మందలించిన సుప్రీంకోర్టు బ్యాంకు రుణాలు తీసుకొని ఎగనామం పెడుతున్న పెద్ద పెద్ద వ్యాపారస్తుల మీద పెట్టని కేసులను రైతుల మీద పెడుతుండడం మానవత్వం మనిపించుకుంటున్నారని గట్టిగా మందలియడంతో అధికార వర్గం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.దీన్ని బట్టి చూస్తే సామాన్యులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడంలో న్యాయస్థానాలు మాత్రమే ఉన్నత స్థాయిలో పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు అధికారులు నాయకులు వాటికి వ్యతిరేకంగా పనిచేస్తున్నప్పటికిని ఇలాంటి తీర్పులు వెల్లడించబడినప్పుడు సామాన్యుల గౌరవం బలంగా నిలబడగలుగుతుందన్నారు.అవినీతిపరులంతా ఉద్యోగ బదిలీల స్థాయిలు మొదలుకొని పదోన్నతులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ చర్యలు అనుభవిస్తున్న అధికారులంతా నాయకులకు పైరవికారులకు తగినంతగా ముట్ట చెప్పుకొనిరక్షణ పొందుతున్నామని భేషరతుగా గర్వంగా చెప్పుకుంటుండడాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు.అవినీతి పరంగా సంపాదించుకున్న సొమ్ముతో ఈ దేశంలో ఏదైనా సాధించుకోవచ్చునే స్థాయికి వ్యవస్థలు దిగజారిపోవడం ప్రభుత్వాల విలువలను పూర్తిగా పడగొడుతున్నాయన్నారు.అన్ని ప్రభుత్వ శాఖలలో నిజాయితీగా పనిచేసే అధికారుల పట్ల సమాజం చూపిస్తున్న గౌరవ మర్యాదలను చూసి అవినీతిపరులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.అవినీతిలో అసాధారణమైన ప్రతిభను కనపరుస్తున్న అధికారుల పట్ల ప్రజలు ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను తక్షణమే శాశ్వతంగా ఉద్యోగంలో నుంచి తొలగించే నూతన చట్టాన్ని రూపొందించి తద్వారా ప్రభుత్వ వ్యవస్థలను రక్షిస్తూ ప్రజలకు అండగా నిలవాలన్నారు.లేని కోణంలో అత్యున్నత న్యాయస్థానాలు ఇలాంటి తీర్పులను వెల్లడించినప్పుడు ప్రభుత్వాల విలువలు ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్యలో ఉన్నత స్థాయిలో దిగజారిపోగలవన్నారు.ఎవరికి అందుకురాణి స్థాయిలో పెరిగిపోతున్న అవినీతిని అంతరింపజేసి నిర్మూలింప చేయడానికి ప్రభుత్వాలు కఠోరంగ వ్యవహరించాలన్నారు.అధికార లావాదేవీలలో వాటాలవారీగా పంపకాలు కొనసాగిస్తున్న అవినీతి ముఠాలపట్ల ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.అవినీతికి పాల్పడాలనే ఆలోచన రావాలంటేనే గజ్జున వనికే చట్టాలను రూపొందించాలన్నారు.

# ప్రతి ఇల్లు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి







**మైదానం ఉంటేనే కళాశాలలకు అనుమతి ఇవ్వాలి**
**ప్రతి పాఠశాలలో పిఈటిలను నియమించాలి**
**జంగా రాఘవరెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తుల బదులు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చేందుకు ప్రతి ఇల్లు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా ఒలింపిక అసోసియేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం జరిగిన 39వ ఒలింపిక్ డే రన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాఘవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆకర్షితులయ్యేందుకు పాఠశాల దశ కీలకమని దురదృష్టవశాత్తు అన్ని పాఠశాలలు, కళాశాలలకు కనీస మైదానాలు లేకపోవడం శోచనీయమన్నారు. మైదానాలున్న విద్యాసంస్థలకు మాత్రమే అనుమతిస్తూ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తప్పనిసరిగా నియమించుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం క్రీడా రంగా న్ని నిర్లక్ష్యాన్ని గురి చేసిందని స్వతహాగా క్రీడాకారుడైన సీఎం నేతృత్వంలో క్రీడాకు పెద్దపీఠ వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ ఒలంపిక్ సృష్టికర్త క్యుబర్టీన్ అందించిన ఒలింపిక్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలన్నారు. ఒలంపిక్ ఆవిర్భావం, క్రమానుగతంగా వచ్చిన మార్పులను వివరించారు. ఒలింపిక్ స్ఫూర్తితోనే దేశాల మధ్య రాచరిక ఆదిపత్యం బదులు స్నేహ సౌభ్రాతృత్వం వెల్లువిరిసిందన్నారు. ఆస్తులు వెంబడి పరిగెడితే ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని జీవిత చరమాంకంలో సంపాదించిన డబ్బులు ఆసుపత్రులకు ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. ఈ విధానాన్ని రూపుమాపేందుకు సర్వత్ర ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలోని అన్ని క్రీడా సంఘాల సహకారంతో ప్రతి ఏడాది నగరంలో ఒలింపిక్ డే రన్ విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో క్రీడా మౌళిక సదుపాయాలలో జిల్లా గణనీయ అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. వేసవి క్రీడా శిక్షణలో పొందిన స్ఫూర్తితో నిత్యం స్టేడియంకి వచ్చే క్రీడాకారులు, తల్లిదండ్రుల సంఖ్య పెరగడం సంతోషదాయకం అన్నారు. కాళోజీ కూడలిలో ఒలింపిక్ డే రన్ ను జంగా రాఘవరెడ్డి, అజిజ్ ఖాన్ లు జెండా ఊపి ప్రారంభించారు. కాలేజీ జంక్షన్ నుండి అంబేద్కర్ చౌరస్తా, ఏషియన్ మాల్ మీదుగా స్టేడియం వరకు దాదాపు 600 మంది రన్ కొనసాగింది. అతిథులు క్రీడాజ్యోతిని చేతబూని ఉత్సాహంగా రన్ లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు బొద్ధిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వివిధ క్రీడ సంఘాల బాధ్యులు సారంగపాణి, ఎస్. పవన్ కుమార్, పి. రమేష్ రెడ్డి, తోట శ్యాం ప్రసాద్, మహ్మద్ కరీం, సృజన్ కాంత్, బిన్ని లక్ష్మణ్, రామప్ప స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, వాకర్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ చైర్మన్‌గా జై భీమ్ చైర్మెన్

**అధికారిక హెూదాలో ఐడి కార్డు స్వీకరణ**
**నేషనల్ చైర్మన్‌ను జై భీమ్ కార్యాలయంలో సన్మానించిన సంస్థ యజమాని**
**నైతిక విలువలకు కట్టుబడి ఉన్నందునే గౌరవాలు దక్కుతున్నాయి**
**హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా చైర్మన్‌గా సమర్థవంతమైన బాధ్యత నిర్వహిస్తా**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశవ్యాప్తంగా హ్యూమన్ రైట్స్ కమిషన్ను ఆశ్రయించేది ఎక్కువగా బడుగు బలహీన వర్గాలేనని అలాంటి వర్గాల కోసం ఉన్నతమైన స్థాయిలో కష్టపడి పని చేయడానికి హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా చైర్మన్గా బాధ్యతలు అప్పగించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు దేవానంద్ నాయుడుకు జై భీమ్ సంస్థలు చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం హైదరాబాదులోని జై భీమ్ కార్యాలయంలో జరిగిన అధికారిక కార్యక్రమంలో అధికారిక హెూదాలో ఐడి కార్డు బహుకరించబడగా దానిని సంస్థ ప్రతినిధుల మధ్య స్వీకరించిన జై భీమ్ సంస్థ ఛైర్మన్ ఎంతో గర్వపడ్డారు.జై భీమ్ సంస్థ కొనసాగిస్తున్న ప్రజా సంక్షేమ ఉద్యమ పోరాటాలకు హ్యూమన్ రైట్స్ రూపంలో మరింత బలం చేకూర్చబడి ప్రజలకు ఎక్కువస్థాయిలో సహాయ పడగలడానికి దోహదపడగలదన్నారు.దక్షిణ భారతదేశంలో తన ప్రతిభను గుర్తించి సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ చైర్మన్గా ఎంపిక చేసినందుకు కష్టాన్నినమ్ముకొని పని చేసే విధానాన్ని కొనసాగిస్తూ సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ చైర్మన్ పదవికి గౌరవాన్ని తెచ్చి పెడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ భూక్య శ్రీనివాస్ రాథోడ్.తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ వెంకట్ రాథోడ్,మేడ్చల్ మల్కాజిగిరి ఇన్చార్జి రమేష్,మేడ్చల్ సెక్రటరీ శ్రీనివాసులు, మేడ్చల్ హరిబాబు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ కోసూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగా విద్యుత్ షాక్ కి గురైన హెల్పర్.. అసావత్ బాలోజి





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పర్వతగిరి మండల పరిధిలో ఏనుగల్లు ఎన్ జి తండా వాసి అయిన అసావత్ బాలోజి (32) తండ్రి నరసింహ 2017 నుండి హెల్పర్ గా పని చేస్తున్నాడు విద్యుత్ పనులు చేయడానికి పిలిపించి 11కేవీ ఓల్టేజ్ గల విద్యుత్ పోల్స్ పై అన్ మాన్ అయినటువంటి అసవత్ బాలోజి నీ కరెంట్ స్తంభాలపై ఎక్కించి అధికారులు నిర్లక్ష్యం ఎల్ సి తీసుకోకుండా ఉన్నందున అసావత్ బాలోజి ప్రమాదానికి గురయ్యాడనీ స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు వెంటనే అసావత్ బాలు నీ వెంటనే 108 వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రి కి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ కి తీసుకెళ్లగా వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం తీవ్రంగా గాయపడిన%శీ%దున అతని రెండు కాళ్ళు తీసివేశారు. అలాగే కుడి చేతి కి కూడా తీవ్ర%శీ%గా గాయం అయిందని మెరుగు పడకపోతే ఆ చేతిని కూడా తీసివేయాలనీ యశోద వైద్యులు తెలిపారు. ఇంత ఈ ప్రమాదానికి కారణమైన విద్యుత్ అధికారులు ఎడి తిరుపతి, ఎఈ విజయ్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వం తన ఆరోగ్య ఖర్చులు,కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం తో పాటు వారి కుటుంబ%శీ% లో ఒకరికి ఉద్యోగ%శీ% కల్పించక కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడి జరిమానా భయంతో యువకుడి ఆత్మహత్య

**ఖమ్మం జిల్లా జై భీమ్ న్యూస్**



ముదిగొండ మండల కేంద్రానికి చెందిన ఇరుకు గోపి (25) అనే యువకుడు, ఏడాది క్రితం ఖమ్మం ప్రాంతానికి చెందిన ఒక యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. తన భార్య కొత్తగూడెంలో నర్సింగ్ కోర్సు చేస్తుండడంతో, అక్కడే నివసిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న గోపి. ఇటీవల మద్యం సేవించి బండి నడపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో పట్టుబడడంతో, అతనికి ఫోన్ చేసి కోర్టులో హాజరు కావాలని, జరిమానా కట్టకపోతే జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించిన పోలీసులు. దీంతో భయాందోళనకు గురయ్యి, ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న గోపి. ట్రాఫిక్ పోలీసుల బెదిరింపుల కారణంగానే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 409వ రోజు అన్నదాన కార్యక్రమం

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్



యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండకు చెందిన సాధనపల్లి ధర్మేందర్ – జయసుధ దంపతుల కుమార్తె సాధనపల్లి చైత్ర గీతిక పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు సాధనపల్లి ధర్మేందర్ – జయసుధ, సోదరుడు సాధనపల్లి హర్ష తేజల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 409వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాధనపల్లి ధర్మేందర్, సాధనపల్లి జయసుధ, సాధనపల్లి హర్ష తేజ, సాధనపల్లి చైత్ర గీతిక, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# హైకోర్టు, జిల్లా కోర్టుల హాళ్లలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయండి

కర్ణాటక హైకోర్టు ఆదేశాలు



బెంగళూరు జై భీమ్ న్యూస్ :

కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, ధార్వాడ్ మరియు కలబురగిలోని హైకోర్టు బెంచ్‌లలోని అన్ని కోర్టు గదులలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా కోర్టుల అన్ని కోర్టు గదులలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కర్ణాటక హైకోర్టు ఆదేశించిందని బార్ అండ్ బెంచ్ శనివారం నివేదించింది. ప్రజలు, న్యాయవాదులు, వివిధ దళిత సంఘాల అభ్యర్థన మేరకు, హైకోర్టు, జిల్లా కోర్టుల ప్రభుత్వ కమ్యూనికేషన్ నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు జూన్ 19న ఈ విషయంలో రెండు సర్క్యులర్‌లు జారీ చేయబడినట్లు నివేదిక పేర్కొంది. అంతకుముందు, ఏప్రిల్ 26న, హైకోర్టు ఫుల్ కోర్టు అన్ని కోర్టు హాళ్లలో ఒక ప్రముఖ ప్రదేశంలో డాక్టర్ అంబేద్కర్ ఛాయాచిత్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తత్ఫలితంగా, బెంగళూరు, ధార్వాడ్ మరియు కలబురగిలోని హైకోర్టు బెంచీలలోని అన్ని కోర్టు హాళ్లలో డాక్టర్ అంబేద్కర్ ఛాయాచిత్రం/చిత్రాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టు అదనపు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించారు. కర్ణాటక అంతటా జిల్లా కోర్టులలోని కోర్టు హాళ్లకు సంబంధించి ఇలాంటి సూచనలు జారీ చేయబడ్డాయి. "రాష్ట్రంలోని జిల్లా న్యాయవ్యవస్థలోని అన్ని కోర్టు హాళ్లలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛాయాచిత్రం/చిత్రాన్ని ప్రముఖంగా తగిన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఇందుమూలంగా ఆదేశించబడింది" అని సర్క్యులర్ పేర్కొంది.

# కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలి

సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్
సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన 15 ఎకరాల భూములలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం చేసిన ఆలోచనలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. కాకతీయ యూనివర్సిటీ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసిన సేవాలాల్ సేన సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు లేనిపక్షంలో సేవాలాల్ సేన సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన సేవాలాల్ సేన నాయకులు యూనివర్సిటీ ప్రెసిడెంట్ విరన్న నాయక్, సుమన్ నాయక్, మోహన్ నాయక్, రాంబాబు నాయక్ శ్రీకాంత్ నాయక్, కాలోజి నాయక్, చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళీ అమ్మవారికి కోటి రూపాయలతో రథం

వరంగల్ జై భీమ్ న్యూస్

ఈ నెల 26 గురువారం నుండి 15 రోజుల పాటు జరుపబడే శాకంభరీ నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్ల గురించి చర్చించడానికి సమావేశమైన ఆలయ పాలక మండలి (ధర్మకర్తల మండలి) కంచి కామాక్షి, అమ్మవారి రథాన్ని పోలిన రథాన్ని భద్రకాళీ అమ్మవారికి ఒక కోటి రూపాయలతో తయారుచేయించడానికి తీర్మానించింది. అమ్మవారి గుడి చుట్టూ మాడవీధులు నిర్మాణం పూర్తవుతున్నందున ఇకపై అమ్మవారికి జరిపే వాహన సేవలు, రథ సేవ ఇత్యాదులు మాడవీధుల గుండానే జరుపుతారు. ఇప్పటి వరకు ఆలయానికి మాడవీధులు లేనందున ప్రదిక్షిణ ప్రాకారంలోనే ఈ సేవలు నిర్వహించబడుతున్నాయి. ఇకపై అన్ని సేవలు మాడవీధుల గుండానే జరుపబడతాయి. ఈ దిశలో భాగంగా వాహన సేవలు జరుపడానికి రథోత్సవం జరుపడానికి పెద్ద రథం కంచికామాక్షమ్మ రథాన్ని పోలిన రథం జగము శాస్త్రం ప్రకారం రథం చేయడానికి చర్చించగా దాదాపు కోటి రూపాయలు ఈ రథానికి ఖర్చవుతుందని శ్రీవర్ధితాదారుమయమైన (టేకు చెక్కతో) రథం తయారు చేయించడానికి ధర్మకర్తల మండలి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ అనుమతులు ఆలయ కార్యనిర్వాహక వర్గానికి జారీ చేయించడానికి తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని ధర్మకర్తల మండలి కోరింది. ప్రతి నిత్యం పూజాకాల సమయములందు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మహాపూజానంతరం ఉచిత ప్రసాద వితరణ జరుపడానికి ధర్మకర్తల మండలి తీర్మానించింది. అమ్మవారి ప్రసాద వితరణ కోసం ఒక శాశ్వత నిధిని బ్యాంకులో ఏర్పాటు చేయడానికి ఉదారముగా విరాళములు అందించవలసినదిగా ధర్మకర్తల మండలి భక్తులను కోరింది. అట్లాగే తేదీ 26-06-2025 నుండి 10-07-2025 వరకు శాకంభరీ నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ఏర్పాట్ల గూర్చి చర్చించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డా. బి. శివసుబ్రహ్మణ్యం (చైర్మన్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు అంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా పార్నంది నర్సింహమూర్తి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో మొక్కల నాటే కార్యక్రమం





పచ్చదనానికి ప్రారంభమైన వేదిక

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, టీజీ ఎన్‌బీ శాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ పచ్చని ప్రకృతిని కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. అలాగే యువత చెడు వ్యసనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. టీజీ ఎన్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డ్రగ్స్ పట్ల యువతలో సరైన అవగాహన పెరగాలి. డ్రగ్స్ అనే మహమ్మారిని అంతమొందించేందుకు యువత ముందుండాలి అని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని నిష్ఠతో ముందుకు సాగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, సిబ్బంది, ఎక్సైజ్ శాఖ ఎస్‌ఐ తిరుపతి, ఎన్సీసీ లెఫ్టినెంట్ స్వామి, సిబ్బంది, కళాశాల లెక్చరర్ నహేద, నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, డీసీపీఓ ఇంచార్జ్ ప్రవీణ్, ఎఫ్ఆర్ఓ రవి కృష్ణ, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, సఖి అడ్మిన్ హైమవతి, నషా ముక్త్ భారత్ అభియాన్ కోఆర్డినేటర్ తేజస్విని, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది రాజేష్, రజిత, మానస, స్వర్ణలత, కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు డ్రగ్స్ వ్యతిరేకంగా యువతలో చైతన్యం పెంచే ప్రయత్నం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడటానికి రౌండ్ టేబుల్ సమావేశం

బీదర్ జిల్లా జై భీమ్ న్యూస్ :

ఆదివారం రోజు బీదర్ నగరంలోని తాలూక పంచాయతీ కార్యాలయం సమీపంలోని కరదాసమాన్స కార్యాలయంలో బుద్ధ సామాజిక, విద్యా మరియు సాంస్కృతిక ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కాపాడటానికి మరియు నాణ్యమైన విద్యను అందించడానికి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కర్ణాటక రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడుతున్నాయి మరియు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుతోంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు మరియు ఉపాధ్యాయులే బాధ్యత వహిస్తున్నారని తీవ్రంగా చర్చించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోవడానికి వారే కారణం. ప్రభుత్వ పాఠశాలల మనుగడ మరియు నాణ్యమైన విద్యను అందించడం గురించి ఏదైనా ఆందోళన ఉంటే, ప్రభుత్వం, అధికారులు మరియు ఉపాధ్యాయులు తీసుకోవలసిన చర్యలు ఈ క్రింది విధంగా ఉండాలి. ఈరోజు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

1) ఎన్నికల పనిలో ఉపాధ్యాయులను ఉపయోగించకూడదు.

2) ప్రభుత్వ పాఠశాలల్లో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులకు ప్రతి కొత్త నియామకం అదే సంవత్సరంలో జరగాలి

3) రాష్ట్రంలోని అన్ని పాఠశాల తరగతి గదులలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలి మరియు దాని పర్యవేక్షణ తాలూకా స్థాయిలో నిర్వహించాలి.

4) అంగన్‌వాడీలను నర్సరీ ఎల్ కె జి మరియు యు కె జి పాఠశాలలుగా పరిగణించాలి మరియు ప్రభుత్వ పాఠశాలలతో అనుసంధానించాలి మరియు అంగన్‌వాడీ కార్యకర్తలను ఉపాధ్యాయులుగా పరిగణించాలి.



5) నాణ్యమైన విద్యను అందించడానికి ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో మోడల్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలను నిర్మించాలి.

6) సెలవు కాలంలో ఉపాధ్యాయ ఎన్నికలు మరియు శిక్షణ నిర్వహించాలి.

7) ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేసేలా చేయాలి మరియు అవి ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా పర్యవేక్షించాలి.

8) అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు, వారు ప్రధానోపాధ్యాయుడి కార్యాలయానికి మాత్రమే పరిమితం కాకుండా పిల్లల తరగతులకు వెళ్లి పిల్లల అభ్యాసాన్ని తనిఖీ చేయాలి.

9) సి ఆర్ పి మరియు బి ఆర్ పి పోస్టులను రద్దు చేయాలి మరియు క్లస్టర్ స్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలి మరియు అతని ద్వారా అన్ని పాఠశాల సమాచారాన్ని సేకరించాలి.

10) రాష్ట్ర ప్రతినిధులకు వారి ప్రభుత్వ పాఠశాలలకు రావాలి అధికార పరిధిలో పిల్లలను దత్తత తీసుకోవడాన్ని తప్పనిసరి చేయాలి, దీనిపై చర్చించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర యువజన అవార్డు గ్రహీత మరియు బుద్ధ పెలుక్ ట్రస్ట్ అధ్యక్షుడు మహేష్ గోరనాల్కర్ అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో, టీమ్ యూత్ చీఫ్ వినయ్ కుమార్ మలగే, దశాంశ కార్యకర్త అశోక్ గైక్వాడ్ భాల్కి, ఆలోచనాపరులు మరియు సామాజిక కార్యకర్తలు జగదీష్ బిరాదర, బాలాజీ కుంబర, కసప జిల్లా గౌరవ కార్యదర్శి ఎం.ఎస్. మనోహర్, దశాంశ కన్వీనర్ అరుణ్ పటేల్, ప్రముఖ ప్రకాష్ భావికట్టి భాల్కి, ప్రకాష్ రావణ, తుకారాం హొన్నెకేరి, సంజయ్ కుమార్ వల్లేపుర, తదితరులు చర్చలో పాల్గొని సూచనలు ఇచ్చారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిని, ఆ శాఖ మంత్రిని కలిసి వారిని కోరాలని నిర్ణయించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలి**
**ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరించడంలో గత ప్రభుత్వానికి కాంగ్రెస్‌కు తేడా లేదు**
**పుట్ట లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




**గ్రేటర్ వరంగల్ జై భీమ్ న్యూస్**

ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలో పుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు బంద్ చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారుల తనిఖీలు శూన్యం. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు నియంత్రించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఆదివారం రోజున బాలసముద్రం ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనేకరకాల సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం అధికారులు శ్రీకారం చుట్టకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు తలెత్తుతున్నాయని.. వచ్చేది వర్షాకాలం చాలా బిల్డింగ్స్ శిథిలావస్థలో ఉన్నాయని వాటిని కూల్చి నూతన భవనాలు కట్టవలసిన పరిస్థితి ఉందని కానీ ప్రభుత్వం ముద్దు నిద్రలో ఉందని.. ఇప్పటికే ఉన్న అనేక రకాల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు రియంబర్స్మెంట్ రాక ఐదు సంవత్సరాలు అవుతున్న కారణంగా వాటి యాజమాన్యాలు చేతులెత్తేసారని విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వాటికి సంబంధించిన రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతూ అక్రమంగా లక్షల రూపాయలను దోచుకుంటున్నారని అన్నారు.విద్యా అర్హత లేని వారితో విద్య బోధన చేయిస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పేదలకు 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని విద్యాలయాలను వ్యాపార సంస్థలుగా మార్చుకున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పేద విద్యార్థులకు ఫీజులో 25శాతం రాయితీని కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు 50శాతం ఫీజులలో రాయితీ కల్పించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భాషా బోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జక్కుల భాను ప్రసాద్, వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, బొజ్జ జ్యోతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు



**చౌటుప్పల్ జై భీమ్ న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ వెల్గ రాజశేఖర్ రెడ్డి దేవలమ్మ నాగారం ఇంచార్జ్ లు బాబా షరీఫ్ కానుగు శేఖర్ ఏజాజ్ పాషా హాజరైనారు ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ మాట్లాడుతూ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ చేస్తూన్న అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు.పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కంకనబద్దులు కావాలని పిలుపునిచ్చారు. మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీ అభివృద్ధి కి మరియు పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ పార్టీలో ఎటువంటి సమస్యలు ఉన్న అందరూ కూర్చొని సమన్వయంతో ఒక్క తాటిపై నడవాలని పార్టీని అభ్యర్థిని ఇబ్బంది పెట్టే వాళ్లను పార్టీ వారి మీద చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు అదేవిధంగా మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ గ్రామాలలో మంచి వ్యక్తిని ఎన్నుకొని అతనికి వెన్నుదన్నుగా నిలబడి గెలిచే వరకు అతని వెంట ఉంటూ సహకరించి సర్పంచిని ఎంపిటిసి జెడ్పిటిసి గెలిపించుకునే దానిలో ప్రతి ఒక్కరు ముందుండాలని కార్యకర్తలందరూ కూడా ఐకమత్యంగా ఉండి గెలుపు కొరకు పని చేయాలని తెలియజేశారు అదేవిధంగా మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రమకు ఓర్చి ఆర్థికంగా ఖర్చు చేసి నిలబడ్డ అభ్యర్థిని అండగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు పార్టీలో ఎటువంటి తగాదాలు లేకుండా అందరూ సమైక్యంగా ఉండి అభ్యర్థి గెలుపు కొరకు ముందు ఉండాలని సూచించారు పార్టీ గాని అభ్యర్థికి గాని నష్టం చేసేవారిని ఉపేక్షించే లేదని వారి మీద కఠిన చర్యలు తీసుకోబడతాయని పార్టీ పరంగా అన్ని చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ నిలబెట్టినటువంటి అభ్యర్థి కోసం కష్టపడి గెలిపించుకోండి బాధ్యత కార్యకర్తలపై ఉన్నదని అన్నారు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాలు అనేక రకాలుగా అభివృద్ధి చెందే అటువంటి అవకాశం ఉన్నదని తెలియజేశారు మన ప్రభుత్వం ఉన్నది మన ఎమ్మెల్యే ఉన్నారు మనకు మంత్రులు ఉన్నారు అన్ని రకాలుగా కార్యకర్తలకు అండదండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలియజేశారు ఎటువంటి నిరసన పడకుండా కార్యకర్తలందరూ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని సూచించారు బాబా షరీఫ్ మాట్లాడుతూ దేవలమ్మ నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గొడవ లేదని ఇక్కడ కార్యకర్తలు ఐక్యంగా ఉండి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని సూచించారు మండలంలోని అత్యధికంగా ఉన్నటువంటి మైనార్టీ సోదరులు దేవలమ్మ నాగారంలోనే ఉన్నారని వారు తెలియజేశారు మైనార్టీ సోదరులు ఆనాడు నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొరకు కష్టపడి గెలిపించుకోవడంలో ముందు ఉంటారని ఉండాలని వారు మైనార్టీ సోదరులకు తెలియజేశారు కాలింగ్ శేఖర్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు పోయి ఒకరు ఎవరు సహాయ సహకారాలు అందజేస్తూ ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా అభివృద్ధి గెలుపు కోసం పాటుపడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం దేవలమ్మ నాగారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని రాబోవు ఎన్నికలలో జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో సర్పంచి అభ్యర్థిని గెలిపించుకోవడంలో కార్యకర్తలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని మనకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అండదండలు ఉన్నాయని మన గ్రామానికి రోడ్లు గాని సంఘ భవనాలు వాటర్ విషయంలో స్కూలు విషయంలో ప్రతి దానిలో ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తున్నారని బాబు కాలంలో రాజగోపాల్ రెడ్డి గారు సహాయ సహకారాలతో అనేక రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నదని ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు గ్రహించి రాము కాలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని మనందరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి ఇవ్వాలని తెలియజేశారు బీసీ ఎస్సీ ఓసి ఎవరికి అవకాశం వచ్చినా వారందరికీ నా సహాయ సహకారాలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కూడా పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ముందు ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మా జీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్, ఎంపీటీసీ సురుగు రాజమ్మ బొమ్మ మైసయ్య సురుగు శ్రీనివాస్ సురుకంటి మోహన్ రెడ్డి పన్నాల రాజు రెడ్డి యూత్ కమిటీ అధ్యక్షులు డబ్బికార్ జ్ఞానేశ్వర్ చిమర్ల లింగస్వామి దోనూరు వెంకటరామిరెడ్డి బొమ్మ సాలయ్య చింతల గణేష్ ఊదరి రమేష్ బాబర్ కొత్తపురం వెంకటరెడ్డి జహంగీర్ జక్క యాదిరెడ్డి బొమ్మ తిరుమల్ కొయ్యూగుర బిక్షం పడమటి శివారెడ్డి జమ్మల రాములు బొంగు సాయి చీమకళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు వరకాంతం శేఖర్ రెడ్డి రావుల శ్రీశైలం పొట్ట నరసింహ,వరకాంతం లింగారెడ్డి,గుడూరు నర్సిరెడ్డి కోయిగుర బిక్షం చికిలమెట్ల ధనరాజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

**దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్**
**ఆపరేషన్ కగార్‌ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూన్ 23న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం**
**ఏఐవైఎఫ్ జిల్లా సమితి**




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్లోని పోచవరం సెంటర్లో ఛలో రాజ్ భవన్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్ మాట్లాడుతూ మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని.... అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని వారు విమర్శించారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం జరిపిన క్రూర మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నదని అన్నారు. డెడ్లైన్ విధించి మావోయిస్టులు, ఆ సంస్థలను అంతం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండాను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నట్లు వారు ధ్వజమెత్తారు. ఇలాంటి భయానక దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యగా చూడటం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసీలను చంపుతున్నారని విమర్శించారు. సంపదను బడాబాబులకు ఎలా కట్టబెట్టాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మావోయిస్టులను సాకుగా చూపి దాడులు చేస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. చర్చలు జరపకుండా వారిని చంపడం ఫాసిస్టు ప్రభుత్వ లక్షణమని విమర్శించారు. ఉగ్రవాదుల సమస్య పరిష్కారానికి పాకిస్తాన్తో సంప్రదింపులు జరుపుతున్న మోడీ ప్రభుత్వం రాజకీయ సమస్య పరిష్కారానికి మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జగదీర్ సత్యం, రేఖ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఎనిమిది మంది వ్యక్తుల అరెస్టు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో విశ్వసనీయ సమాచారంతో మచిలీ బజార్ ఏరియాలో ఒక ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకున్నట్టు హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. వారి దగ్గర నుండి ఏడు సెల్ ఫోన్లు 13,020 రూపాయలను, ప్లే కార్డ్స్ ను స్వాధీన పరచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శివ కుమార్ మాట్లాడుతూ చాలామంది ప్రజలు ఇట్టి జూదానికి మద్యానికి బానిసై అప్పుల పాలై కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.వీరిని పట్టుకున్న ఎస్ఐ కిషోర్, సిబ్బందినిసీఐ అభినందించారు.

# సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు

**తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు**
**రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు**
**రాజధాని మహిళలపై సజ్జల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణ**
**ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టిన తాడేపల్లి పోలీసులు**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. రాజధాని ప్రాంత మహిళలపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు ఫైల్ అయింది. సజ్జల రామకృష్ణారెడ్డి రాజధాని అమరావతికి చెందిన మహిళల గురించి కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని కంభంపాటి శిరీష తన ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆమె ఆరోపించారు. శిరీష అందించిన ఫిర్యాదును స్వీకరించిన తాడేపల్లి పోలీసులు, ప్రాథమిక విచారణ అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డిపై సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసు వర్గాలు వెల్లడించాయి.